# పేరులోనే ఉంది

"మనం విడిపోతున్నామనే మాట తలుచుకుంటేనే గుండె బరువెక్కిపోతోంది" అన్నది కాంచన కిరీటి కళ్ళల్లో చూపులు కలిపి.

"నాకు మాత్రం ఇష్టమంటావా. అయినా తప్పదు" అన్నాడతను దృఢంగా.

"కొన్ని జీవితాలు ఇంతే. అనుకున్నవి జరగవు. మన ప్రేమలోనే ఏదో దోషముండి ఉంటుంది. ఎందరు ప్రేమి కులు దంపతులవటంలేదు మన లాంటి దురదృష్టవం తులు తప్పించి"

"ఏమైనా ఐ విష్ యూ ఆల్ ది బెస్ట్" అన్నాడు కిరీటి.

"నీక్కూడా. కొంచెం హెల్ప్ చెయ్యి" అంటూ చేయి చాపింది కాంచన.

అలా ఎన్నిసార్లు ఆమె తనను ఆసరాగా చేసుకుని పైకి లేవటం ఆ ఊపులో ఆమె తనను చుట్టేసుకోవటం రివాజు. ఇంకో రోజయితే ఆనందంగా ఆమె చేయి అందుకునేవాడు కాని ఈ రోజు మనస్కరించక ఆ ప్రయత్నం చేయలేదు కిరీటి.

"నేనేం పాణిగ్రహణం చేయమని అడగలేదు కదా. జీవితంలో ఎటూ నాకు దూరమవుతానంటున్నావు. కనీసం ఇన్నాళ్ళ పరిచయం ఉన్నందుకయినా నాకా అర్హత లేదన్నమాట. అవునులే ఇక నుంచి ఎవరి కాళ్ళ మీద వాళ్ళు నిలబడాలి. పార్టింగ్ ఎప్పుడూ చేదుగానే ఉంటుంది" అంటూ ఆమె లేచింది.

దూరంగా సముద్రంలో ఓడలు, వాటిని ఢీకొంటున్న కెరటాలు. చీకట్లు ముసురుకుంటున్నాయి వీళ్ళ ప్రేమ జీవితంలాగా.

"ఛ పాంటంతా ఖరాబయింది" అనుకున్నానను కుంటూనే పైకి అనేశాడతను.

"పోనీలే మన జీవితంలో ఇదొక మచ్చ" అన్నదామె నవ్వు పులుముకుంటూ.

ఇద్దరూ విడిపోయారు.

సముద్రపు అలలు ఆనందంగా వీళ్ళ దగ్గరకు రాబోయి వీళ్ళవాలకం చూసి వెనక్కి వెళ్ళిపోయాయి.

కిరిటీకి చాలా ఆనందంగా ఉంది. ఇంత తేలికగా వదిలించుకోగలనని అతననుకోలేదు.

ఆ సాయంత్రం కూడా ఎప్పటిలాగానే బీచ్‌లో కలుసుకున్నారు.

"ఇంకా ఎంత కాలం మనం కేవలం కబుర్లతోనే కాలక్షేపం చేయటం" అన్నది కాంచన సంభాషణ ప్రారంభిస్తూ.

"ఏం అంత తొందరగా ఉందా అమ్మాయిగారికి" అన్నాడు తను.

"సిల్లీ నువ్వనుకునే తొందర మాత్రం కాదు బాబూ" అన్నది సిగ్గుపడి ముఖాన్ని చేతులతో కప్పుకుని వేళ్ళ సందుల్లోంచి చూస్తూ.

"ఆ దొంగచూపులే చెపుతున్నాయి అమ్మాయి గారికేం కావాలో"

"అది కాదు కిరీటి. తీగలు సకాలంలో పెనవేసుకోకపోతే అవి చెల్లాచెదురుగా ఎదుగుతాయి. అలాగే మన ప్రేమ తీగ మన జీవితాల్తో పెనవేసుకోకపోతే..." ఆమె గొంతు గాద్గదికమయింది.

కొంతసేపటివరకూ సముద్రం హోరు తప్పిస్తే వారిద్దరి మధ్యా మాటలు లేవు. ఈ నిశ్శబ్దం హోరు కాంచన మనసులో అలజడి రేపుతోంది. ఒక పక్క అనుమానం ప్రవేశిస్తున్నా ఆశ ఆసరాతో ఆమె దాన్ని బయటకు నెట్టే ప్రయత్నం చేస్తోంది కానీ...

"సారీ కాంచనా మన ప్రేమతీగ ముడిపడలేదు" అన్నాడు కిరీటి నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ.

"అదేం" అన్నదామె తెల్లబోతూ.

తను ఏమీ మాట్లాడలేకపోయాడు. నిజానికి సరయిన కారణం తనవద్దలేదు.

"నాలో ఏం లోపం కనబడింది కిరీటి. నేను అందగత్తెను అని గొప్పలు చెప్పుకోను కానీ ఒక మగవాణ్ణి ఆకర్షించగల కనీసం అందం ఉందనుకుంటాను.

బొడపాటి రమేష్

చదువుంది. ఉద్యోగం దొరుకుతుంది. మనిద్దరి కులాలూ ఒకటే. ఎటొచ్చి మీ అంత ఆస్తిపరులం కాక పోవచ్చు. మనలాంటి వాళ్ళకు ఆస్తి అంతస్థులతో పని ఉండ కూడదు. నాకు నీలో ఏ లోపమూ కనిపించలేదు. మరి ఇంకేమిటి అభ్యంతరం''

కాంచన సూటిగా అడిగేటప్పటికి తను తడబడ వలసి వచ్చింది. ఆమె ముఖంలోకి చూడలేకపోయాడు. ఎందుకంటే ఆమె చూపులు జాలిగొలపటమే కాకుండా తీక్షణంగా కూడా ఉన్నాయి. ఏమాత్రం ఆమె అంచనా లకు తక్కువయినా భస్మంకాక తప్పదు.

కాంచన అన్నదాంట్లో తప్పేమీ లేదు. తామిద్దరికీ అందం విద్య అన్నీ ఉన్నాయి. ఆమెను కాదనటానికి తమ మధ్య అంతస్తుల తేడాయే అని చెప్పి ఆమె దృ ష్టిలో ఇంకా చులకన కాలేడు.

''పోనీ స్నేహితులగానయినా మిగలలేమా'' ఏదో అనాలన్నట్టుగా అన్నాడు.

''ఇది ఈ వయసులో అందులో ప్రేమికులు చెప్పు కునే మాటలు కావు కిరీటి. అయినా మనిద్దరం ఒకరి కొకరుగా బ్రతికామని అనుకుంటూ వివాహంకోసం ఎదురుచూసి తిరిగి స్నేహితులుగా మిగలటం కష్టం. ఎప్పుడయినా ఎక్కడయినా అనుకోకుండా కలవటం జరిగితే ముఖాలు తిప్పేసుకోకుండా మాట్లాడు కుందాం. అంతే''

''.............''

''మనం విడిపోతున్నామనే మాట తలుచుకుంటనే గుండె బరువెక్కిపోతోంది'' అన్నది కాంచన తన కళ్ళ ల్లోకి చూపులు కలిపి ఆఖరిసారిగా(?)

కిరీటి ఆనందంగా ఇంటికి చేరుకున్నాడు. ప్యాంటు జేబు తడుముకున్న అతనికి తండ్రి రాసిన ఉత్తరం తగిలింది. తీసి ముద్దుపెట్టుకున్నాడు. 'నువ్వు మొన్న చూసిన అమ్మాయి నచ్చిందీ లేనిదీ తేలిస్తే మిగతా విష యాలు వాళ్ళ పెద్దలతో మాట్లాడతాను. గొప్పింటి సంబంధం వదులుకునేంత వెర్రివాడివి కాదని నా నమ్మకం' ఇదీ ఆ ఉత్తరంలో సారాంశం. ఫోన్‌లో చెప్పినవే.

తండ్రి నమ్మకాన్ని వమ్ముచేయాలనుకోలేదు. అదే సంగతి తండ్రికి తెలియజేసి ఆ రాత్రి ప్రశాంతంగా నిద్రపోయాడు.

కాలము, ప్రవాహము ఎవరికోసమూ ఆగవు.

కొన్ని సంవత్సరాలకు విజయవాడ రైల్వేస్టేషన్‌లో

## కోవెల



ప్రముఖ కవి, పరిశోధకులు, రచయిత కోవెల సంపత్కుమారాచార్య ఆగష్టు 5 (2010) హైదరాబాదులో కన్నుమూశారు.కోవెల 1933 జూన్ 26న వరంగల్‌లో జన్మించారు.

కృష్ణాజిల్లా చిట్టిగూడూరు సంస్కృత కళాశా లలో భాషా ప్రవీణ చదివారు. ఉస్మానియాలో ఎం.ఏ చేసి, కాకతీయ విశ్వవిద్యాలయంలో డాక్టరేట్ చేశారు. పలుచోట్ల లెక్చరర్‌గా పనిచేశారు.

1993 దాకా కాకతీయ యూనివర్శిటీలో ప్రొఫె సర్‌గా పనిచేశారు. 1954లో రచనలు ప్రారంభిం చిన కోవెల సంస్కృతాంధ్రాలలో పలు రచనలు చేశారు. విమర్శకునిగానే ఆయన కీర్తిగడించారు.

ఛందోవేత్తగా కోవెల విశిష్ట స్థానాన్ని సంపా యించుకున్నారు. ఈ బహుముఖ ప్రతిభామూర్తికి పత్రిక నివాళులర్పిస్తోంది.

## ఆ పచ్చటి రోజుల కోసం...

నేనూ, నా జీవితం

యాంత్రికంగా మారకముందు...

పచ్చని చేలగట్లపై వెళుతూ...

పైరుతల్లి క్షేమాన్ని పరికిస్తూ...

ఆనందంగా స్పృశిస్తున్నప్పుడు...

రివ్వున తాకిన గాలితో

హర్షాతిరేకాన్ని ప్రకటించినప్పుడు

కొత్త లోకపు లోగిళ్ళలోకి నే వెళ్ళేవాడిని

కంటి రెప్పల్లా నేను

తనని కాపాడితే

తాను పండిన గింజలై

పెంచిన ఋణాన్ని తీర్చుకోవాలన్న

తపన

పండిన వరి కంకుల్లో చూసేవాడిని.

ఈమధ్య..

నకిలీ మందులు నన్ను దగాచేస్తే

దళారీలు మమ్మల్నికొల్ల కొడుతున్నారు

చివరకు...

అన్నంబదులు మట్టి తినాల్సిన

పరిస్థితి దాపురించిందిప్పుడు

అందుకే పట్నం బాటపట్టాను

ఆ పచ్చటి రోజులు

నా స్మృతి పథంలో

అనుక్షణం తొక్కుతూనే వుంటాయి

మళ్లెప్పుడు ఆ మట్టిపై నాట్యం చేస్తానో?!

ఆక్షణం కోసం...

ఆ మట్టివాసన పీలుస్తూ...

అంతిమ శ్వాస విడవాలని...

ఆ పచ్చటి రోజుల్లో... నే మట్టిలో కలవాలని

నా ఆశ... నా ఆశయం...

కొత్తపల్లి మణీత్రినాథరాజు

రైలుకోసం ఎదురుచూస్తున్న కిరీటికి కాంచన కనబడింది.

ముఖం తిప్పేసుకుందామనుకునేంతలో ఆమె అతన్ని చూసి దగ్గరకు రావటంతో ''హలో'' అనక తప్పలేదు.

''బావున్నారా'' అన్నదామె నవ్వుతూ.

కాంచన వళ్ళు చేసింది. పెళ్ళయిందని తెలుస్తూనే ఉంది. ఆహార్యాన్ని బట్టి అంతస్తు సంపాదించుకుందని కూడా గ్రహించాడు.

''పెళ్ళయిందా'' అన్నదామె.

''ఊఁ'' అన్నాడు అన్యమనస్కంగానే. ఎందుకంటే తనకు దూరమైన కాంచన తనకంటే ఆనందంగా, ఐశ్వర్యంలో ఉన్నట్టుగా అతనికనిపిస్తోంది.

''అమ్మా'' అంటూ ఒక అబ్బాయి ఆ వెనకే ఒక వ్యక్తి వీళ్ళ దగ్గరకు వచ్చారు.

''వీరు మా వారు'' అంటూ పరిచయం చేసింది తనను ఒక పాత స్నేహితుడిగా భర్తకు పరిచయం చేసింది.

అతనూ స్నేహపూర్వకంగా కిరీటికి చేయిచాపి ''మీరిద్దరూ మాట్లాడుకుంటూ ఉండండి. మన రైలు సంగతి కనుక్కొస్తాను'' అంటూ వెళ్ళిపోయాడు కొడుకుని వీళ్ళ దగ్గరే వదిలేసి.

''అన్నట్టు మా అబ్బాయి పేరు కిరీటి. నీ పేరే'' అన్నది అందంగా నవ్వుతూ ఆ నవ్వులో ఏదో కసి ఉందనే విషయం కిరీటి గ్రహించలేకపోయాడు.

''నన్నింకా మర్చిపోలేదన్నమాట. ఈ రకంగానైనా నన్ను తలుచుకుంటూ ఉంటావు. ఐ థింక్ యూ ఆర్ హ్యాపీ'' అన్నాడు కిరీటి దిగులుగా.

''అవునంటూనే... ఒరేయ్ కిరీటి వెధవా. సరిగా చూసుకుని నడు. లేకపోతే...'' ప్లాట్‌ఫారంమీద అడ్డదిడ్డంగా పరిగెడుతున్న కొడుకుని గదమాయించి కిరీటివైపు చూసింది 'ఏమంటావు' అన్నట్టు. ■